పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి :

శ్రీ. పి. చిన్న తాతయ్య.,

మిషన్ డైరెక్టర్

ఎ పి మెప్మా, గుంటూరు,

ఆంధ్రప్రదేశ్

వరకు:

అన్ని జిల్లాల పథక సంచాలకులు, మెప్మా

వి.యం.సి. ప్రాజెక్ట్ అధికారి మెప్మా వారికి,

ఆంధ్రప్రదేశ్

లెటర్. నెంబర్. 15183/09/డి 2/ ఎస్. యు. ఎల్.ఎం / తేది;10-10-2016.

విషయము : మెప్మా –దీన్ దయాళ్ అంత్యోదయ యోజన –ఎస్. యు. ఎల్.ఎం.– స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీ విడుదలను గురించి :-

సూచిక : 1. .ఎస్. యు. ఎల్.ఎం మార్గదర్శకాలు.,

2. అర్హత కలిగినస్వయం సహాయక సంఘముల జాబితా ఈ కార్యాలయము నుండి పంపబడిన మెయిల్ తేది.. 06-10-2016.,

>>>>>o<<<<<

పట్టణ పేదరిక నిర్మూలన కొరకు గత 10 సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పని చేయుచున్నది. ఇందులో భాగంగా దీన్ దయాళ్ అంత్యోదయ యోజన జాతీయ జీవనోపాధుల పథకం, ఆంధ్ర ప్రదేశ్ (మెప్మా) ద్వారా పట్టణాలలోని పేద, నిరుపేదలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడిక్రమం తప్పని సమావేశాలు , పొదుపులు చేసుకొంటూ అంతర్గత ఋణాలు, బ్యాంకు నుండి ఋణాలు తీసికొంటున్న సంఘాలకు బ్యాంకులువసూలు చేస్తున్న వడ్డీలో 7 శాతము (%) పైబడి వడ్డీ రాయితీ రూపంలో నిధులను ఈ పథకం ద్వారా విడుదల చేయడం జరుగుచున్నది.

ఆంధ్రప్రదేశ్ లో దీన్ దయాళ్ అంత్యోదయ యోజన - పట్టణ జీవనోపాధుల పథకం (ఎస్. యు. ఎల్.ఎం) 2016 మార్చి, ఏప్రిల్ మరియు మే మాసములకు గాను అర్హత కలిగిన 33127 స్వయం సహాయక సంఘాలకు గాను రూ.లు.20,60,82,193.00 (రూపాయలు:ఇరవైకోట్ల అరవై లక్షల ఎనభైరెండువేల నూట తొంబది మూడు మాత్రమే) మంజూరు చేయడము జరిగినది.సంభందించిన జాబితాను అన్ని జిల్లాల పథకసంచాలకులకు తే.06-10-2016 దిన సూచిక 2 ద్వారా పంపించుట జరిగినది.

ప్రభుత్వము మంజూరుచేస్తున్న ఈ నిధులు సంబంధించిన స్వయం సహాయక సంఘ సభ్యులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించుటకు: రాయితీని పొందుతున్న స్వయం సహాయక సంఘములకు అత్యవసర సమావేశము ఏర్పాటుచేసి ఎవరెవరికి ఎంత రాయితీ వస్తుందో తెలియచేయవలెను. వీలైతే రెండు లేదా మూడు సంఘములను ఒకచోట సమవేశపర్చి క్లుప్తముగా వడ్డీ రాయితీ పొందేందుకు కావలసిన అర్హతలు, సక్రమైన చెల్లింపులు, సి.సి.ఎల్. మొదలగు వివరములను సభ్యులందరికీ తెలియచేయాలి.

అన్ని జిల్లాల పధక సంచాలకులకు మరియు వి.యం.సి. ప్రాజెక్ట్ అధికారిగారు ఆయా ప్రాంతాల కమ్యూనిటీఆర్గనైజర్లుద్వారా పైన పేర్కొన్న సమావేశములను జరిపించవలెను.

పై సమావేశములో ఈ క్రింద వివరములను ధ్రువీకరించుచుఆన్-లైన్ ద్వారా మెప్మా ప్రధాన కార్యాలయమునకు 20-10-2016 లోపు అప్-లోడ్ చేయుటకు ఒక స్క్రీన్ ను 13-10-2016 నుండి అందుబాటులో ఉంచడమైనది.

<u>సమావేశంలో తీర్మానించవలసినఅంశములు:</u>

1. స్వయం సహాయక సంఘము పేరు:: ---------------------------------------
2. బ్యాంకు పేరు మరియు బ్రాంచి పేరు. : -------------------------------------------
3. బ్యాంకు ఎకౌంటు నెంబర్. : ---------------------------------------------
4. ఐ.ఎఫ్.ఎస్. సి.కోడ్ : ------------------------------------------------------------,
5. 2016 మార్చి, ఏప్రిల్ మరియు మే మాసములకు వడ్డీ రాయితీ లభించు మొత్తం రూ. ________
6. సి.సి.ఎల్. యొక్క వెసులుబాటు : -------------------------------------------
7. ఇతర అంశములు. : ------------------------------------------------------

30-10-2016 లోపుగా సూచిక 2లోని పట్టికలో ఉన్న అర్హత కలిగిన స్వయం సహాయక సంఘములకు వడ్డీ రాయితీ సొమ్ము, మెప్మా ప్రధాన కార్యాలయము నుండి నేరుగా స్వయం సహాయక సంఘము బ్యాంకు ఎకౌంటుకు జమ చేయడం జరుగునని సభ్యులందరికీ తెలియచేయాలి.

సంబంధిత స్వయం సహాయక సంఘము యొక్క బ్యాంకు పుస్తకము యొక్క నకలును పి.డి. కార్యాలయములో ఉంచవలసినదదిగా కోరడమైనది. ఎప్పుడైననును ఈ బ్యాంకు పుస్తకము నకలును తనిఖీ చేయుటకు వీలుగా భద్రపర్చవలెను.

పై సమాచారంలో ఎలాంటి అవకతవకలు జరిగినట్లు తెలిసినచో సంబంధిత సి.ఓ.ను బాధ్యునిగా చేయువలెనని ఆదేశించడమైనది. ఈ విషయంలో పధక సంచాలకులు ప్రత్యేక శ్రద్ధ వహించవలసినది

ప్రభుత్వము ఇస్తున్న ప్రతి రూపాయి ఎవరికి చెందాలో వారికే చెందేటట్లు చూడవలసిన బాధ్యత సి.ఓ ల పై ఉన్నది.

పైన పేర్కొన్న సమావేశములకు పథక సంచాలకులు మరియు వారి సిబ్బంది ప్రతిరోజు తనిఖీ చేయవసినదని కోరడమైనది.

మిషన్ డైరెక్టర్
మెప్మా ఏ పి

<u>నకలు</u> : ఎస్.ఎం.ఎం.(ఐ.బి.) మెప్మా ప్రధాన కార్యాలయము వార్కి తగు చర్య నిమిత్తము.

ఎఫ్. ఎం. మెప్మా ప్రధాన కార్యాలయము వార్కి తగు సమాచారం కొరకు.,

ఎస్.ఎం.ఎం.(ఐ.టి.) మెప్మా ప్రధాన కార్యాలయము వార్కి తగు చర్య నిమిత్తము.

ANNEXURE

## Details of Interest Subvention for the months of March, April & May-2016.

| S.No | District | March-2016 | | April-2016 | | May-2016 | | TOTAL | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Eligible SHGs | Interest Subvention (Amount Rs.) | Eligible SHGs | Interest Subvention (Amount Rs.) | Eligible SHGs | Interest Subvention (Amount Rs.) | Eligible SHGs | Interest Subvention (Amount Rs.) |
| 1 | Ananthapur | 3664 | 7160414 | 4055 | 7788770 | 4102 | 7891013 | 11821 | 22840197 |
| 2 | Chittoor | 2731 | 5191426 | 3330 | 6085434 | 3346 | 5894228 | 9407 | 17171088 |
| 3 | East Godavari | 2654 | 3735854 | 3013 | 4014778 | 3036 | 3942517 | 8703 | 11693149 |
| 4 | Guntur | 4412 | 7287980 | 4946 | 8096092 | 5001 | 8030321 | 14359 | 23414393 |
| 5 | Kadapa | 3194 | 5938148 | 3617 | 6479636 | 3635 | 6306088 | 10446 | 18723872 |
| 6 | Krishna | 1806 | 3361764 | 2099 | 3786228 | 2124 | 3761928 | 6029 | 10909920 |
| 7 | Kurnool | 3763 | 5666748 | 4250 | 6169496 | 4333 | 6159467 | 12346 | 17995711 |
| 8 | Nellore | 1839 | 2639371 | 2194 | 2973565 | 2191 | 3063317 | 6224 | 8676253 |
| 9 | Prakasam | 1372 | 2253174 | 1542 | 2440637 | 1564 | 2495791 | 4478 | 7189602 |
| 10 | Srikakulam | 528 | 777015 | 611 | 857208 | 613 | 848154 | 1752 | 2482377 |
| 11 | Vizianagaram | 1038 | 1573670 | 1136 | 1596121 | 1142 | 1578958 | 3316 | 4748749 |
| 12 | West Godavari | 1806 | 3012456 | 2030 | 3296327 | 2040 | 3172088 | 5876 | 9480871 |
| 13 | GVMC | 5638 | 7333563 | 6584 | 8084883 | 6679 | 8158255 | 18901 | 23576701 |
| 14 | VMC | 4184 | 8126225 | 4976 | 9451554 | 5094 | 9601531 | 14254 | 27179310 |
| | **TOTAL** | **28807** | **48598020** | **32823** | **53584292** | **33127** | **53143870** | **127912** | **206082193** |



(Mission Director - AP)

10909920